

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,23 డిసెంబర్ 2025

8 పేజీలు


## ఏలూరులో ఘనంగా 'అటల్-మోడీ సుపరిపాలన యాత్ర'








- వాజ్ పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన అన్నామలై, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ
- రాష్ట్రవ్యాప్తంగా 20 జిల్లాల్లో వాజ్ పేయి విగ్రహాల ఏర్పాటు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కాంగ్రెసేతర ప్రభుత్వంతోనూ దేశంలో అద్భుతమైన సుపరిపాలన అందించడం సాధ్యమని నిరూపించిన ధీశాలి అటల్ బిహారీ వాజ్ పేయి అని తమిళనాడు మాజీ బీజేపీ అధ్యక్షులు కె. అన్నామలై కొనియాడారు. సోమవారం ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ సెంటర్ వద్ద భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి కాంస్య విగ్రహాన్ని అన్నామలై, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆవిష్కరించారు. అనంతరం 'అటల్-మోడీ సుపరిపాలన యాత్ర'లో భాగంగా నిర్వహించిన సభలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, తమిళనాడు బీజేపీ అధ్యక్షులు అన్నామలై, ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ,మంత్రి కొలుసుపార్థసారథి,ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్,బడేటి రాధాకృష్ణ,ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి,జిల్లా బీజేపీ అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, నిర్మల కిషోర్ తదితర ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథి అన్నామలై మాట్లాడుతూ నాడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని జైలులో అన్యాయంగా చంపివేయడంపై చలించి, ఆ ఆశయ సాధన కోసమే వాజ్ పేయి రాజకీయాల్లోకి వచ్చారు అని పార్లమెంటులో కేవలం ఇద్దరు సభ్యులతో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం నేడు దేశాన్ని తిరుగులేని శక్తిగా పాలిస్తోందంటే - తరువాయి 2లో..

## కూటమి ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ - అభివృద్ధి ఫలాలు

- రూ.97.6లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు : మంత్రి పార్థసారథి



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు నియోజకవర్గం నూజివీడు మండలంలో తుక్కులూరు, జంగంగూడెం గ్రామంలో సోమవారం సిసి రోడ్లు,జలజీవన్ మిషన్ ద్వారా త్రాగునీటి ట్యాంకులకు శంకుస్థాపనలు, పలుఅభివృద్ధి పనులకు రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టారు. సుమారు రూ 31.50 లక్షలతో సిసి రోడ్లు శంకుస్థాపన, జలజీవన్ మిషన్ రూ 66.24 లక్షల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కొలుసు పార్థసారథి శ్రీకారం చుట్టారు.ఈసందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలు సాధించామని, రానున్న రోజులు అన్ని మంచి - తరువాయి 2లో..

## మ్యాంగో రిక్రియేషన్ క్లబ్‌పై పోలీసులు దాడి

- 281మంది అరెస్టు,రూ.32 లక్షలు నగదు సీజ్ : డిఎస్పి ప్రసాద్ వెల్లడి






**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** ఆగిరిపల్లి మండల పరిధి పోతవరప్పాడు గ్రామ శివారు గోపాలపురం పరిధిలో గలమ్యాంగో రిక్రియేషన్ క్లబ్(జూద గృహం) హైకోర్టు ఆర్డర్ ముసుగులో గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న భారీ జూదక్రీడపై ఆదివారం రాత్రి జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ చొరవతో నూజివీడు డిఎస్పి కెవివిఎన్వి ప్రసాద్ ఆధ్వర్యంలో ఇద్దరు సీఐ లు, నలుగురు ఎస్ఐ లు, షుమారు 50మంది పోలీస్ సిబ్బంది ప్రత్యేక బృందాలతో దాడి చేశారు. ఆదివారం రాత్రి జూదగృహం పై దాడి చేసి281మంది జూదగాళ్ళను అరెస్ట్ చేసి, వారివద్ద నుండి షుమారు రూ. 32లక్షలు, 135కార్లు, 40ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు డిఎస్పి ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ జూదగృహలలో ఉపయోగించిన టేబుల్స్, చైర్స్ ను కూడా సీజ్ చేసి కోర్టుకు పంపుతున్నట్లు,అరెస్ట్ అయ్యినవాళ్ళను మహాజన పిటిషన్ తయారు చేసి కోర్టులో హాజరుపరుస్తామని డిఎస్పి ప్రసాద్ తెలిపారు.

## దేశం గర్వించదగ్గ మహోన్నత నేత వాజ్ పేయి







- కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు
- అవినీతి మచ్చలేని అజాతశత్రువు అటల్‌జీ
- కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ
- కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పథంలో ఏపీ
- రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్

**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరంలో అటల్ మోడీ సుపరిపాలన యాత్రలో భాగంగా అటల్ బిహారీ వాజ్ పేయి కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ఆవిష్కరించారు.నేటి యువతరం వాజ్‌పేయి గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. సోమవారం అటల్ మోడీ సుపరిపాలన యాత్రలో భాగంగా ఉండి బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆవిష్కరించారు.ఈసందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఏ దేశానికి వెళ్ళినా తాము భారతదేశం నుంచి వచ్చామని అంటే సెల్యూట్ చేసే పరిస్థితి ఉందన్నారు. ఒక్క ఓటుతో పదవి పోతుంటే ప్రజాస్వామ్యంగా బ్రతకాలని పార్లమెంటులో చెప్పిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. మన హైవేలను నాలుగు లైన్ల స్వర్ణ చతుర్భుజిగా మార్చిన ప్రధాని వాజ్‌పేయి అని వివ రించారు. విజన్ - తరువాయి 2లో..

## చిన్న వెంకన్న హుండీ ద్వారా రూ.1కోటి75లక్షల 47వేల 176 ఆదాయం

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న హుండీ లెక్కింపు సోమవారం ఉదయం ప్రమోద కళ్యాణ మండప ఆవరణలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎన్వీ సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు నడుమ దేవాలయ సిబ్బంది హుండీల లెక్కింపు నిర్వహించారు. గడచిన 18 రోజులకు గాను జరిగిన ఈ హుండీ లెక్కింపులో శ్రీ వారికి నగదు రూపేణ రూ 2కోటి 75లక్షల 47వేల 176లు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ మూర్తి తెలిపారు. అలాగే భక్తులు సమర్పించిన కానుకల రూపేనా 138 గ్రాముల బంగారం,4-574 కేజీల వెండి లభించినట్లు ఈ ఓ పేర్కొన్నారు. - తరువాయి 2లో..



# మన్యం బంద్ విజయవంతం






**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** పోలవరం రంపచోడవరం నియోజకవర్గంలో కలిపి జిల్లా చేయాలని చేపట్టిన మన్యం బంద్ విజయవంతం అయ్యింది. ఉదయం నుండి సాయంత్రం వరకు వ్యాపారస్తులు తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలును మూసి వేశారు. బుట్టాయిగూడెం సెంటర్లోని గిరిజన విద్యార్థులు కలిసి గిరిజన సంప్రదాయ నృత్యాలతో చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు తెల్లం రామకృష్ణ, పోలోజు నాగేశ్వరరావు లు మాట్లాడుతూ పోలవరం రంపచోడవరం నియోజకవర్గం కలిపి ప్రత్యేక జిల్లా చేయాలని కోరారు.రంపచోడవరం పోలవరం నియోజకవర్గాలు కలిపి జిల్లా చేస్తామన్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు పోలోజు నాగేశ్వరావు. పూనం శేఖర్. వెట్ట.వీరయ్య. కారం ముత్యాలరావు. చంద్రు బుల్లమ్మ. కోయిల శ్రీను కోరం సత్యనారాయణ మధుర వారు ఉన్నారు.

# ఎన్.ఆర్.ఐ.కళాశాల ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ పై అవగాహన




**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** ఆగిరిపల్లి సమీపంలో గల ఎన్.ఆర్.ఐ. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎన్.ఎస్.ఎస్. విభాగం ,మారుతి సుజికి డ్రైవింగ్ స్కూల్ ఆథరైజ్డ్ బై వరుణ్ మోటార్స్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్.ఆర్.ఐ. కళాశాల ప్రాంగణంలో రోడ్ సేఫ్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మారుతి సుజికీ డ్రైవింగ్ స్కూల్ మానేజర్ ఎన్. అమర్ కుమార్ రహదారి భద్రత నిబంధనలపై విద్యార్థినీ,విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ రకాల వాహనాలను నడిపేటప్పుడు పాటించవలసిన నియమ,నిబంధనలు ,భద్రత చర్యలను లఘు చిత్రముల ద్వారా విద్యార్థులకు కూలంకషంగా వివరించారు.ఈ సందర్భంగా కళా శాల ఛైర్మన్ డా' ఆర్. వెంకట్రావు, ప్రిన్సిపల్ డా'సి. నాగభాస్కర్ , సి.ఇ.ఓ.ఎమ్. తేజ్ సాయి ,అకడమిక్ డైరెక్టర్ డా'జి. సాంబశివరావు, ఎ.ఐ.అండ్ ఎమ్. ఎల్ విభాగాధిపతి డా'పి. రాజేంద్ర కుమార్, ఎ.ఓ. ఎన్. మాధవరావు మాట్లాడుతూ మారుతి సుజికి డ్రైవింగ్ స్కూల్ బృందాన్ని అభినందిస్తూ, విద్యార్థులకు తగు జాగ్రత్తలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ ఈ. శ్రీనివాస్, కో-ఆర్డినేటర్ డా' బి.కొండలు విజయవంతంగా నిర్వహించారు.

# గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ చే వృద్ధులకు,వితంతువులకు చీరలు పంపిణీ




**– ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెవ. డాక్టర్ పి.బాల**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** గ్రేట్ ఫుల్‌గిఫ్ట్‌సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధాప్య మహిళలకు, వితంతువులకు చీరల పంపిణీ కార్యక్రమం సోమవారం వంగాయగూడెం సొసైటీలో నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినంన్ని పురస్కరించుకొని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు సొంగా మధుసూదనరావు, యర్రా.జయ దాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన సెయింట్ జాన్స్ బిఈడి కాలేజ్ ప్రిన్సిపాల్ ఫాదర్:పి.బాల మాట్లాడుతూ స్థాపించిన ఏడాది కాలం నుండి సొసైటీ తరఫున కాలాలకు అనుగుణంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూన్నారని అభినందించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ తంగెళ్ల రాము,మాజీ నెడ్ క్యాప్ డైరెక్టర్ సొంగ సందీప్, ప్రముఖ దైవజనులు. ఇన్నోవా నెవ్ టివ్స్ సొసైటీ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్: పి.జీవన్ కుమార్,ఏసిటిఓ మాముడూరి మహంకాళి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేశం గర్వించదగ్గ మహోన్నత నేత వాజ్ పేయి

**మొదటిపేజి తరువాయి**

ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. భీమవరం అంటే పల్లెటూరి ఆప్యాయత ఉన్న పట్టణమని అన్నారు. కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస మాట్లాడుతూ అటల్ జీ రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గౌరవించే మహోన్నత వ్యక్తి అని,నైతిక విలువల కోసం ఒక్క ఓటు తక్కువైనా ప్రధాని పదవిని త్యాగం చేసిన గొప్ప సంస్కృతి ఆయనది అన్నారు. 1996లో 13 రోజులు, 1998లో 13 నెలలు, ఆ తర్వాత పూర్తి కాలం ప్రధానిగా దేశానికి దిశానిర్దేశం చేశారు అన్నారు. పాకిస్థాన్‌తో శాంతి కోసం లాహోర్ బస్సు యాత్ర చేపట్టిన శాంతి కార్మికుడు అటల్ అన్నారు. అదే సమయంలో దేశ రక్షణ కోసం ప్రపంచ దేశాల హెచ్చరికలను లెక్కచేయకుండా పోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించిన ధీశాలి వాజ్ పేయి అని పేర్కొన్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ 70 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి మచ్చ కూడా లేని అజాతశత్రువు వాజ్ పేయి అని,పార్లమెంటులో ఆయన గర్జన చూసి నెహ్రూ సైతం 'భవిష్యత్తు ప్రధాని' అని కొనియాడారు.రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వాజ్ పేయి కనెక్టివిటీ విప్లవాన్ని తెస్తే, నేడు మోదీ దానిని ఎక్స్‌ప్రెస్ హైవేలుగా మారుస్తున్నారు అని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. అంతకు ముందు భీమవరంలో ప్రవేశించిన అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర పండుగలా సాగింది. విస్సాకోడేరు వంతెన వద్ద నుండి బైక్ ర్యాలీని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎంపీ పాకా సత్యనారాయణ ప్రారంభించి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఉండి బైపాస్ వద్ద ఏర్పాటుచేసిన అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణ ప్రాంతానికి చేరుకొన్నారు. దారి పొడవునా ప్రజల నుంచి సుపరిపాలన యాత్రకు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, భీమవరం ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు,మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి,జడ్పీ ఛైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, టిడిపి జిల్లా అధ్యక్షులు,ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాల గ్రామ లక్ష్మీ ప్రసన్న, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు,జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏలూరులో ఘనంగా 'అటల్-మోడీ సుపరిపాలన యాత్ర'

**మొదటిపేజి తరువాయి**

దానికి అటల్ జీ వేసిన బలమైన పునాదులే కారణం అన్నారు. 1999 లో వాజ్పాయ్ ప్రధానిగా, ఎన్డీఏ కన్వీనర్‌గా చంద్రబాబు ఉన్నారని ప్రస్తుతం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే రాష్ట్రంలో 19 వాజ్ పేయి విగ్రహాలు ఏర్పాటు కావడం గొప్ప విషయం అన్నారు. ఆనాటి స్నేహం, అదే సుపరిపాలన నేడు మళ్ళీ రాష్ట్రంలో కనిపిస్తోంది అని పేర్కొన్నారు. ఈ నెల 25న సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో మరో భారీ విగ్రహావిష్కరణ జరగనుండటం నిబద్ధతకు నిదర్శనం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అటల్-మోడీ సుపరిపాలన యాత్రను నిర్వహిస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్న పి.వి.ఎన్. మాధవ్ కృషి మరువలేనిది అని అభినందించారు.

**– నైతిక విలువలకు కేరాఫ్ అడ్రస్ అటల్ జీ : కేంద్ర మంత్రి వర్మ –** కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ అటల్ జీ నైతిక విలువలకు కేరాఫ్ అడ్రస్ అని ఒక్క ఓటుతో పదవి పోతుందని తెలిసినా విలువల కోసం ప్రధాని పదవినే త్యాగం చేసిన హిమాలయమంతటి వ్యక్తిత్వం ఆయనది అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 20 జిల్లాల్లో విగ్రహాల ఏర్పాటు: పి.వి.ఎన్. మాధవ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ రాబోయే తరాలకు అటల్ జీని స్ఫూర్తి ప్రదాతగా నిలిపేందుకు రాష్ట్రవ్యాప్తంగా 20 జిల్లాల్లో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎన్డీఏ కూటమి నాయకుల సహకారం ఈ విషయంలో అభినందనీయమన్నారు.**– సుపరిపాలనకు నాంది : మంత్రి పార్థసారథి –**రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ దేశంలో సుపరిపాలనకు వాజ్ పేయి నాంది పలికారని, ఆయన వేసిన పునాదులపైనే నేడు మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ - అభివృద్ధి ఫలాలు

**మొదటిపేజి తరువాయి**

రోజులేనని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు ప్రజలు మనోభావాలు అనుగుణంగా అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందించటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వంలో రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు బ్యాలెన్సుగా ముందుకు సాగుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం రూ 15 లకే మూడు పూటలూ కడుపునిండా భోజనం పెట్టి, నిరుపేదలు ఆకలి తీర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు,పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న హుండీ ద్వారా రూ.1కోటి75లక్షల 47వేల 176 ఆదాయం

**మొదటిపేజి తరువాయి**

పాత నోట్లు 500(102),2000(31) అలాగే 7 విదేశీ కరెన్సీ సైతం హుండీలో ద్వారా లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ క్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది, భక్తులు,సేవకులు, పాల్గొన్నారు.

## టీడీపీ నుంచి వైసీపీలో చేరికలు





**కామవరపుకోట,మేజర్‌న్యూస్:**మండల కేంద్రంలోని కొండగూడెంలో పలువురు టీడీపీ నుంచి వైసీపీలో చేరినట్లు మండల వైసీపీ నాయకులు తెలిపారు. మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు ఆధ్వర్యంలో వీరికి వైసీపీ కండువాలు కప్పారు. యాదవుల కాలనీలో దొడ్డకుల చెన్నారావు, ములకాల అశోక్,ములకాల నాగార్జున, పాత కొండగూడెంలో మల్లెల్లి రాఖీ,గూట్ల నానీ , బండి చిన్న గుడిపూడి నంది రాజు, ఆదిమిల్లి చక్రవర్తి, కూసుమీ బాలుకు వైసీపీ కండువాలు కప్పిన విజయరాజు పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా అమలు చేయాలి




**– వామపక్ష నాయకుల డిమాండ్ – కలెక్టరేట్ ఎదుట ధర్నా**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా అమలు చేయాలని,కేంద్రం తీసుకొచ్చిన వికసిత్ భారత్ జి రామ్‌జి పథకాన్ని రద్దు చేయాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ దగ్గర సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో జి రాం జీ పథకానికి వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ, కే శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ఎస్కే గౌస్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నగర నాయకులు కాకినాని,బి కే యంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు,ఉద్యమాలు ద్వారా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర మోడీ ప్రభుత్వం మతం ముసుగులో జిరాంజీ పథకంగా మార్చడాన్ని తీవ్రంగా ఖండించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేని సమయంలో గ్రామీణ పేదలకు వలసల నుండి నివారణ కల్పిస్తూ ఉపాధి కల్పించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా నీరుగార్చడానికి ప్రయత్నిస్తున్నదని వారు ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పంపన రవికుమార్ ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్కే మున్ని, వామపక్ష పార్టీల నాయకులు రెడ్డి శ్రీనివాస్ డాంగే,కురెళ్ళ వరప్రసాద్, ఏ లక్ష్మి ఇందిరా, భజంత్రీ శ్రీనివాసరావు,ఎం ఇసాక్, కంది విశ్వనాథం, శ్యామల రాణి, జే గోపి, కొండేటి బేబీ,కే సుధారాణి,జి స్వాతి,పి ఆదిశేషు, బళ్ళ కనక దుర్గారావు కే రామాంజనేయులు, జి కోటేశ్వరరావు, కే నరసింహస్వామి, కే రాంబాబు, ఉప్పులూరి లక్ష్మి, భవాని, బి శంకర్, లెనిన్, జి శివకుమార్, ఎస్ సత్యనారాయణ, అరుణ కుమారి, జిఏసుబాబు, బికేయంయు నాయకులు బుగ్గల ప్రభాకర్, బి ఏసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా అమలు చేయాలి : సిపిఐ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా అమలు చేయాలని, కేంద్రం తీసుకొచ్చిన వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జంగారెడ్డిగూడెం మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం జంగారెడ్డిగూడెం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తాసిల్దార్ స్లీవ జోజికి వినతిపత్రం సమర్పించారు. సిపిఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలు సహకారంతో యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రద్దు చేసి దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కూలీల పట్టుకొట్టేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం బిజెపి పార్టీ నాయకత్వం కుట్రలు చేస్తున్నాయని బట్టి పొట్టలో అడ్డుకుంటామని ఉపాధి కూలీలు సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే ఉపాధి హామీ కూలీలకు పనిచేసిన కూలి డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రాలు నిధులు మొత్తం కేంద్రం కాజేసి రాష్ట్రాలపై భారం ఒకటి ఆ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొలిమే బాలయేసు,గుదే ఆశీర్వాదం,గొలిమే స్వప్న, జగన్నాద హనుమంతు,ఎర్రగొర్ల బజారు, కుంచె నాగేంద్ర బాబు,తదితరులు పాల్గొన్నారు.

## రామానుజన్ స్ఫూర్తితో గణితంలో రాణించాలి



**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** విద్యార్థులు అందరూ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ స్ఫూర్తితో గణితంలో రాణించాలని రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఉమ్మడి భీమరాజు అన్నారు.

సోమవారం గణిత దినోత్సవం అండ్ శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి భీమరాజు మాట్లాడుతూ రామానుజన్ అనేక ఆటు పోట్లు ఎదుర్కొని గణితంలో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందడంతో పాటు భారతీయులకు స్ఫూర్తివంతంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్తీ ఉన్నట్లు అనుమానం వస్తే శాంపిల్స్ తీసి కేసు నమోదు




**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జాతీయ వినియోగదారుల వారోత్సవాలు సందర్భంగా జంగారెడ్డిగూడెం మండల వినియోగదారుల కౌన్సిల్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కె రామరాజు మాట్లాడుతూ, తమ శాఖ తరపున షాపులను ఆకస్మాత్తుగా దర్శించి, నాణ్యత లేకుండా కల్తీ ఉన్నట్లు అనుమానం వస్తే శాంపిల్స్ తీసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. మార్కెట్లో వేలాడు తీసే చికెన్ ఫ్రైలో ఫుడ్ కలర్స్‌తో మరల వేస్తారని దానిని తినడం వలన అవి అరగవని, దాని ద్వారా జీర్ణ వ్యవస్థ పూర్తిగా పాడవు తుందని తెలిపారు. పాలలో సోడా కలపడం వలన ఎక్కువ సమయం నిల్వ ఉంటా యని అవి మంచివి కాదని తెలిపారు. కూరగాయలు, గ్రీన్ బఠాణీలు కూడా కల్తీలు వివరించారు. కారం,టీ పొడి మొ.కల్తీలు ఎలా జరుగుతాయో వివరించారు. మండల వినియోగ దారుల కౌన్సిల్ అధ్యక్షులు,జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు రామచంద్రరావు మాట్లాడుతూ ఈ కామర్స్ వ్యాపారం పెరుగుదల ఆన్లైన్ మోసాలు పెరగడంతో ప్రభుత్వం 1986 చట్టాన్ని ఆధునికరించి, వినియోగదారుల రక్షణకు 2019 వినియోగదారుల రక్షణ చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు.మండల వినియోగదారుల కౌన్సిల్ కార్యదర్శి షేక్ వీర హకీమ్, ఉపాధ్యక్షులు ఆర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ కార్యక్రమం నిర్వహించారు. చివరగా వినియోగదారుల సంఘ అధ్యక్షులు కుకునూరి రామచంద్ర రావు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కామర్స్ విభాగ అధిపతి కేవత్తమసాగర్ అధ్యాపకులు సిహెచ్ రమాదేవి కే వి బి శిరీష ,అర్థశాస్త్ర అధ్యాపకులు వి.హనుమంత రావు, డాక్టర్ పి సన్యాసిరావు ఎం శ్రీనివాసరావు ,ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## పేరంపేట లో సిపీఐ జెండా ఆవిష్కరణ



**జంగారెడ్డి గూడెం, మేజర్ న్యూస్ :** వందేళ్ల చరిత్ర కలిగిన ఏకైక విప్లవ రాజకీయ పార్టీ సిపిఐ అని సిపిఐ జంగారెడ్డి గూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు తెలిపారు.జంగారెడ్డిగూడెం మండల పరిధిలోని పేరంపేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.ముందుగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి సిపిఐ జిందాబాద్, ఎర్రజెండా వర్ధిల్లాలి, అంటూ నినదించారు.సిపీఐ శత దినోత్సవ ఉత్సవాలు పురస్కరించుకుని ఈ నెల 20 నుంచి 26 వరకు పార్టీ అన్ని శాఖల్లో జెండా ఆవిష్కరణలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఖమ్మం పట్టణంలో జనవరి 18న జరగనున్న వందేళ్ళ వేడుకలకు మండలం నుంచి అధిక సంఖ్య లో హాజరు అయ్యి జయప్రదం చేయాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చిలపరెడ్డి వెంకటరెడ్డి,పేరంపేట శాఖా కార్యదర్శి కలపాల శ్రీరాములు, గడ్డం శివాజీ,కలపాల శ్రీను,పెనుమాకల దుర్గారావు,తాళ్ళూరి నాగరాజు, చిలంతలరాజుల శ్రీను,కలపాల దుర్గయ్య, భీమడోలు గంగరాజు,తదితరులు పాల్గొన్నారు .

## ఉపాధి పథాకాన్ని గాంధీ పేరుతోనే కొనసాగించాలి



**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని ఆ పేరుతోనే కొనసాగించాలని సిపిఐ మండల కన్వీనర్ టీవీఎస్ రాజు, బికేఎంయు నాయకులు గుమ్మడి లక్ష్మీనారాయణ కోరారు. ఈ ప్రతిష్టాత్మక పథకానికి వికసిత్ భారత్ రామ్ జి రామ్ జి పేర్లను పెడుతూ కాషాయ పాలకుల కుయుక్తులను సిపిఐ బికేఎంయు నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో ఈ ఉపాధి పథకానికి కనీస బడ్జెట్ కేటాయించకుండా వ్యవసాయ కూలీలకు కేంద్రం తీరని ద్రోహం చేస్తోందన్నారు. సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు చల్లమాల శ్రీనివాసరావు, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మారం సత్యనారాయణ, బాలిన రమణారావు, వీరమల్ల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## మేడవరపు వరాలమ్మకు పలువురు రాష్ట్ర నాయకుల ఘన నివాళులు



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** జిల్లా వైసీపీ సీనియర్ నాయకులు, దివంగత మాజీ ఏఎంసీ ఛైర్మన్ మేడవరపు అశోక్‌బాబు మాతృమూర్తి మేడవరపు వరాలమ్మ దశదిన కర్మకు పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు, వైసీపీ సీనియర్ నాయకులు హాజరై ఘననివాళి అర్పించారు. వరాలమ్మ కోడలు కోట ఎంపీపీ మేడవరపు సత్యఛాయా విజయలక్ష్మితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. సోమవారం కేఎస్. రామవరంలో జరిగిన కార్యక్రమానికి బీజేపీ అనకాపల్లి ఎంపీ సీఎం.రమేష్, రాజ్యసభ మాజీ సభ్యులు కేవీపీ రామచంద్రరావు, జిల్లా వైసీపీ అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, ఏలూరు, చింతలపూడి, ఉంగుటూరు వైసీపీ ఇన్‌చార్జ్‌లు మామిళ్లపల్లి జయప్రకాష్, కంభం విజయరాజు, పుప్పాల వాసుబాబు, ఏలూరు పార్లమెంటరీ పార్టీ నాయకులు కారుమూరి సునీల్‌కుమార్‌తో పాటు పలువురు జిల్లా వైసీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టండి





**– ప్రజా సమస్యల పరిష్కార వేదికకు**
**265 అర్జీలు : జేసి రాహుల్**

**భీమవరం,మేజర్‌న్యూస్ :**ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి జాప్యం లేకుండా పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి,డ్వామా పిడి డా. కెసిహెచ్ అప్పారావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు జిల్లాలో పలు ప్రాంతాల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ప్రజల నుండి వృద్ధాప్య,ఒంటరి మహిళ, వికలాంగ పెన్షన్లు మంజూరు చేయాలని,వృద్ధాప్యంలో ఉన్న వారిని పిల్లలు చూడటం లేదని, రేషన్ కార్డులు కొరకు, డ్రైనేజీ, సరిహద్దు సమస్యలు ఆక్రమణలు,తదితర అంశాలపై రెవిన్యూ, డిఆర్‌డిఏ,సర్వే,పంచాయతీరాజ్,ఆరోగ్య, పౌర సరఫరాలు, తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను అర్జీ దారుల నుండి స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వేగవంతంగా పరిష్కారం చేయాలన్నారు. జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలనుండి 265 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు.

– స్వీకరించిన కొన్ని ఫిర్యాదులు –వీరవాసరం మండలం బాలేపల్లి గ్రామం నుండి గుత్తుల ఆంజనేయులు.. గ్రామంలోని మంచినీటి చెరువులోకి బల్ల సత్యనారాయణ, బల్ల భాస్కరరావులకు చెందిన డ్రైన్ నీరు వదులుతున్నారు. పంచాయితీకి ఫిర్యాదు చేయగా ఎటువంటి చర్యలు తీసుకోవటము లేదు. వెంటనే చర్యలు తీసుకుని మంచినీటి చెరువు కలుషితం కాకుండా కాపాడాలని కోరారు. పెనుమంట్ర మండలం నత్త రామేశ్వరము గ్రామం, గోల్తి కనక మహాలక్ష్మి వృద్ధాప్యంలో ఉన్న తనను తన కోడలు గోల్తి మహాలక్ష్మి, తాను స్వార్జితంగా సంపాదించుకున్న ఇంటిలో నుండి బయటకు గెంటివేసింది చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. పాలకోడేరు మండలం పెన్నాడ పాలెం కొత్తపేట. ఆరేపల్లి నాగ గణేష్ 27 సంవత్సరములు మూగ, చేముడుతో బాధపడుతున్నాను.
తండ్రి చనిపోయారు. తల్లి ఆదరణతో జీవిస్తున్న పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. అత్తిలి మండలం గూడూరు గ్రామం తలారి గంగయ్య, వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని కోరారు. ఆకివీడు పెద్దపేట పూని రాజామణి 67సంవత్సరాలు అనారోగ్యముతో బాధపడుతున్నాను వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. కాళ్ల మండలం ఏలూరుపాడు తాడి వెంకటకృష్ణ రావు. 80 శాతం వినికిడి లోపం, కళ్ళు కూడా సరిగా కనిపించవు, ఏ పని చేయలేక పోవుచున్నాను.
పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,వృద్ధుల సంక్షేమ అప్పిలేట్ ట్రిబ్యునల్ మెంబెర్ మేళం దుర్గాప్రసాద్, పలు శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జిల్లా అధ్యక్షులు బడేటికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**ఏలూరు / జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ని సోమవారం ఏలూరులో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
కూటమి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకం గా అందించటంలో ముందంజులో ఉండాలని బడేటి చంటి వారికి తెలిపారు. ఎమ్మెల్యే వెంట పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్,ప్రధాన కార్యదర్శి కోనేటి చంటి ,రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్రరాజు,టిడిపి సీనియర్ నాయకులు పెనుమర్తి రామ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# 200 మంది వితంతువులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ





**– క్రిస్మస్ పర్వదినంలో పాల్గొన్న రెడ్డి అప్పల నాయుడు,పొలిమేర దాసు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :**లోక రక్షకుడైన ఏసుప్రభువు జన్మదినాన్ని పురస్కరిం చుకుని జరుపుకునే క్రిస్మస్ పర్వదినం సందర్భంగా స్థానిక 44వ డివిజన్ పరిధిలోని కొత్తపేట నూకాలమ్మ అమ్మవారి గుడి దగ్గర కార్పొరేటర్ పొలిమేర దాసు ఆర్థిక సౌజన్యంతో సుమారు 200 మంది వితంతువులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు హాజర య్యారు. తొలుత అప్పలనాయుడుకి గజమాలలతో ఘన స్వాగతం పలి కారు. అనంతరం ఇంటింటికీ వెళ్ళి అప్పలనాయుడు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 44 వ డివిజన్ ప్రజల పట్ల ఉన్న సేవాభావంతో కార్పొరేటర్ పొలిమేర దాసు 200 మందికి చీర లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్ర మాల్లో దాసు ఎప్పుడూ ముందుంటారని ప్రశంసించారు. ఈ కార్యక్రమ ంలో రాష్ట్ర కమ్మ కార్పోరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, నగర అధ్యక్షులు వీరంకి పండు,నాయకులు సరిది రాజేష్, రెడ్డి గౌరీ శంకర్,బొత్స మధు, అగ్గాల శ్రీనివాస్, ఎట్రించి ధర్మేంద్ర,బోండా రాము నాయుడు,కూని శెట్టి మురలి కృష్ణ, కొండల ప్రసాద్, వీర మహిళ తుమ్మపాల ఉమా దుర్గా, స్థానిక నాయకులు, డివిజన్ ప్రజలు, వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని బర్రింకలపాడు పోల వరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని దైవజనులు ఆర్ సి ఎం విచారణ గురువులు ఎస్.అంతయ్యస్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎల్ అమల కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, క్షమ, శాంతి,సోదరభావాన్ని చాటిచెప్పే పర్వదినమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్ని మతాలూ మానవీయ విలువలను బోధిస్తాయని, ప్రజలంతా ఐక్యతతో, సమైక్యతతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీ నర్సాపురం, పోలవరం జనసేన పార్టీ ప్రెసిడెంట్లు అడపా నాగరాజు, చిన్ని,కొయ్యలగూడెం టౌన్ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్, క్రైస్తవ సంఘాల నాయకులు జనసేన నాయకులు పద్దం వెంకటకృష్ణ, వెంకన్న మాస్టారు, జాల వంశీ, డేవిడ్ రాజు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాహసిల్దార్ నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు సకాలంలో అందించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలను ఆదరించాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం తాహ సిల్దార్ నూతన కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో రెవెన్యూ శాఖ ఎంతో కీలకమైందని ప్రజలకు నిరంతరం సేవలందించవలసిన బాధ్యత ఉద్యోగులపై ఉందని ఆయన అన్నారు. నూతన కార్యాలయ ఏర్పాటుకు సహకరించిన తాసిల్దారు సునీల్ కుమార్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కాళీ కృష్ణ, అన్నపూర్ణ, పాలూరి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం సవరణలు నిలుపుదల చేయాలి



**ఇరగవరం మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకంలోని సవర ణలను నిలుపుదల చేయాలని సిపిఎం మండల కన్వీనర్ కామన మునిస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఉపాధి హామీ కార్మికులు సిపిఎం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం సవరణ నిలుపిదల చేయాలని కోరుతూ పనిముట్లు తో నిరసన తెలియజేశారు. ఈకార్యక్రమంలో కామన మునిస్వామి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ప్రజలు సాధించుకున్న హక్కు చట్టం అని దీన్ని సవరణ చేసి పథకాన్ని నీరుగార్చాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని మునిస్వామి అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరుతో అమలయ్యే ఈ పథకాన్ని బిజెపి ప్రభుత్వము మతం పేరుతో మార్చ డం దుర్మార్గమని అన్నారు. ఇది కేవలం పథకాన్ని పూర్తిగా తొలగించుటానికి చేసిన పన్నాగం అన్నారు.పని దినాలు పెంచామని పేరుతో సీజనల్‌లో పనులు చేపట్టవద్దనడం ఇది కేవలం ధనిక రైతులకు ప్రయోజనం కోసం ఏర్పాటు చేసిన దేని మునుస్వామి అన్నారు. సవరణ చేసిన చట్టాన్ని నిలుపుదల చేసే వరకు కార్మికులు పోరాటాన్ని చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో జక్కంశెట్టి గంగాధర్ రావు,జిత్తిగ రామాంజనేయులు,పితాని లక్ష్మి, జుత్తిగ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులు పరిష్కారానికి అత్యంత బాధ్యత తీసుకోవాలి




**– అలసత్వం వహించే అధికారులుపై శాఖపరమైన చర్యలు**
**– జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి హెచ్చరిక**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ,జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు,ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, కెఆర్ సిసి డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి లు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ యస్ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టి వారం వారం ప్రత్యేక రివ్యూ చేస్తున్నారని తెలిపారు. ఒకే ఫిర్యాదు రెండు సార్లు ఎందుకు వస్తున్నాయని ఒకటికి నాలుగు సార్లు పరిశీలించి, పరిష్కారం కానివి జిల్లా యంత్రాంగానికి తెలియ చెయ్యాలని అన్నారు. ఫిర్యాదులు పరిష్కారంలో అలసత్వం వహించే అధికారులకు మెమోలు జారీ చేస్తామన్నారు.

– పిజిఆర్ఎస్‌లో వచ్చిన 352 అర్జీలు –

కొయ్యలగూడెం మండలం రాజవరంకు చెందిన దాసరి వెంకటేశ్వర రావు నా ఇంటిని అద్దెకి ఇచ్చాను. పంచాయతీ కార్యదర్శిని మేనేజ్ చేసుకుని ఇంటి పన్నును తనపేరున వ్రాయించుకుని ఇల్లు నాదే అంటున్నాడు. నాకు న్యాయం చెయ్యాలని కోరారు, మండవల్లి మండలం నిచ్చుమిల్లి గ్రామానికి చెందిన గొంతుకుపులి జయరాజు మా గ్రామంలో 37 ఎకరాలు పంచాయతీ కరగట్టు పుంత ఆక్రమణకు గురైంది, విచారణ చేసి ఆ భూమిని తిరిగి గ్రామ పంచాయతీకి అప్పజెప్పాలని కోరారు,టి.నరసాపురం మండలం మధ్యాహ్నపువారి గూడెం గ్రామానికి చెందిన ఆళ్ళ వెంకటరామారావు నా పెద్దప్రేగు కేన్సరు వచ్చి చాలా ఇబ్బందులు పడుచున్నాను, నిరుపేదను సదరం సర్టిఫికెటు మంజూరు చేసి పెన్షను వచ్చేలా చూడగలరని కోరారు, పోలవరం మండలం పైడికులమామిడి గ్రామానికి చెందిన కొవ్వాసు గంగాధర రావు చెక్ డ్యాములకు నిధులు మంజూరు చెయ్యాలని అర్జీని ఇచ్చారు, ఉంగుటూరు మండలం నాచుగుంటకు చెందిన కాజ సత్యనారాయణ, మరికొంత మంది గ్రామనాయకులు మా పంచాయతీకి 5 వేలు మంది ఓటర్లు ఉన్నారు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సేవలు సులభతరం కొరకు గ్రామ పంచాయతీని విభజన చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు పరిపాలన అధికారి యన్.వి. నాంచారయ్య, సూపరిండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు టి.నర్సాపురంలో జనవాణి

**– హాజరుకానున్న శాసనసభ్యులు చిర్రి బాలరాజు**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** టి.నర్సాపురంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి' కార్యక్రమం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు కార్యాలయం నుంచి ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే లక్ష్యంతో నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమాన్ని మంగళవారం టీ.నర్సాపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు. టీ. నర్సాపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను ఈ కార్యక్రమంలో సమర్పించాలని ఆయన కోరారు. జనవాణి కార్యక్రమంలో సమర్పించిన ప్రతి అర్జీకి సంబంధిత అధికారుల ద్వారా తక్షణమే పరిష్కారం చూపించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు.

# హైకోర్టు ఆదేశాలను అమలు చేయండి : ఆర్డీఓకి వినతి



**నరసాపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని సీతారాంపురం సౌత్ గ్రామము లోని రాజుల పాలెం లో పంచాయతీ స్థలంలో ఏర్పాటు చేసిన అమ్మవారి గుడిని తొలగించాలని, ఓహెచ్ఆర్ కింద ఏర్పాటు చేసిన విగ్రహాలను తొలగించాలని అదే గ్రామానికి చెందిన చెరుకూరి సత్యవర ప్రసాదరాజు హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై స్పందించిన కోర్టు మూడు నెలల లోపు ప్రభుత్వ స్థలాలలో ఉన్న ఆలయాలను తొలగించాలని అధికారులకు నోటీస్ ఇచ్చింది. ఇటీవల ఆర్డీవో దాసిరాజు పోలీస్ ఉన్నతాధికారులతో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. విగ్రహాలు తొలగింపుకు చర్యలు చేపట్టాలని కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు అమలు కాకపోవడంతో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవోదాసి రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ ఆలయానికి సంబంధించిన వ్యక్తులు మా ఇంటి ఎదురుగా వచ్చి ఏమి చేయగలిగారు. అని సూటి పోటి మాటలు అంటున్నారని, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ యధావిధి గానే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తొందరగా సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రతిరోజు లౌడ్ స్పీకర్లు వాడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని,నాకు మా కుటుంబానికి ప్రాణహాని ఉన్నదని, రక్షణ కల్పించాలని, దౌర్జన్యం చేసేందుకు అవతల వ్యక్తులు సిద్ధపడుతున్నారని గతంలోనే హైకోర్టుకి తెలిపినట్లు ఆర్డీవోకు వినతి పత్రం ద్వారా వివరించారు. వినతి పత్రం పై స్పందించిన ఆర్డీవో రాజు ఆ ప్రాంతంలో ఎటువంటి మత కార్యక్రమాలు చేపట్టకుండా బోర్డు ఏర్పాటు చేయాలని, ఓహెచ్ఎస్ఆర్ కింద ఉన్న విగ్రహాలు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని డివిజనల్ పంచాయతీ అధికారిని ఆదేశించారు.

## వైసీపీ యువనాయకులు కొమ్మిన నరేష్‌కు నివాళులు



**కావవరవుకోట, మేజర్‌న్యూస్:** మండలంలోని కొల్లివారి గూడెం వైసీపీ యువనాయకులు, జిల్లా యూత్ విభాగం ప్రధాన కార్యదర్శి కొమ్మిన నరేష్ ఇటీవల మృతి చెందిన సంగతి తెలిసిందే. సోమవారం నరేష్ దశదిన కర్మకు హాజరైన ఏలూరు పార్లమెంటరీ వైసీపీ ఇన్‌చార్జ్ కారుమూరి సునీల్‌కుమార్, నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు నరేష్ చిత్రపటానికి నివాళులు అర్పించడంతో పాటు పార్టీకి నరేష్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. నరేష్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## వాల్మీకి విజ్ఞాన కేంద్రంలో శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుక



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** గణిత శాస్త్రవేత్త మేధావి శ్రీనివాస రామానుజన్ చరిత్రను నేటి విద్యార్థులు తెలుసు కొని వారి అడుగు జాడలలో నడవాలని ఉపాధ్యాయులు వేదుల జనార్దన్ రావు పిలుపునిచ్చారు. సోమవారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులు ఉర్రింకల శివశంకర్ మాట్లాడుతూ గణిత విశ్లేషణ,సంఖ్యాశాస్త్రం,అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లో అనేక సూత్రాలను సిద్ధాంతాలను వెలికి తీసి, ప్రపంచ గణిత శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరిచిన శ్రీ రామానుజన్ జీవించింది కొద్దిగా కాలమైనా,సుమారు 3900 ఫలితాలను రాబట్టాడని అన్నారు. సోమవారం వంక వారి గూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ 138వ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ప్రధానాచార్యులు ఎంవీఎస్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి గణిత ఉపాధ్యాయులు కూరాకుల వెంకటేశ్వరరావు పుష్పమాలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు ఎంవీఎస్ సుబ్రహ్మణ్యం,గణిత ఉపాధ్యాయులు యు శివశంకర్, కే వెంకటేశ్వరరావు, కే గౌరీ శ్రీ, కొవ్వాసి అంజలి, పి అమల, లక్ష్మీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీల ఆదాయం పెంచేందుకు కృషి చేయాలి : ఎంపీడీవో నాసరు రెడ్డి



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** గ్రామ పంచా యతీలలో ఆదాయాన్ని పెంచి ప్రజల అవసరాలు తీర్చేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకో వాలని ఎంపీడీవో నాసరు రెడ్డి కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వే అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నూతనముగా నిర్మించిన ఇళ్లకు పన్నులు వేయడం, వ్యక్తిగత కుళాయిల పన్నులు వసూలు, ప్రతిరోజు నిర్వహించే వ్యాపారస్తుల దగ్గర నుండి కొంత మొత్తంలో పన్ను వసూళ్లు చేయాలన్నారు. ఖాళీగా ఉన్నపంచాయతీ స్థలాలలో షెడ్ లు ఏర్పాటుచేసి అద్దెలకు ఇవ్వడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు అన్నారు. గ్రామ పంచాయతీల తీర్మానం మేరకు ఈ కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధికి అధికారులు సిద్ధం అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు నాగేంద్ర కుమార్, ఆనంద్ బాబు తదితరులు మాట్లాడారు.

# బీసీలు రాజ్యాధికారం దిశగా అడుగులు వెయ్యాలి



– జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి : వనమాల శ్రీనివాస్

**నరసాపురం, మేజర్ న్యూస్ :** బీసీ కులాలకు చెందిన అందరూ రాజ్యాధికారం పొందే దిశగా అడుగులు వేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది వనమాల శ్రీనివాస్ కోరారు. సోమవారంపట్టణం లోని విశ్వబ్రాహ్మణ కల్యాణ మండపంలో నియోజకవర్గ యువజన అధ్యక్షులు మోక శంకర్ అధ్యక్షతన జాతీయ బిసి సంక్షేమ సంఘం పట్టణ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ రేవు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, దేశంలోనూ 50శాతం పైగా జనాభా కలిగిన బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనకబడి ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధానకమిటీ, యువజన కమిటీ, మహిళా కమిటీలను ఏర్పాటు చేశారు.పట్టణ అధ్యక్షుడు గా సాకేటి జగదీష్, పట్టణ యూత్ అధ్యక్షుడు గా చింత రాజా సురేష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గా గుత్తుల పెద్దింట్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు గా గుడాల సునీత, జిల్లా మహిళా కార్యదర్శి గా పాల దుర్గా భవానీ, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు గా కొప్పాడి ప్రభు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సందక రామకృష్ణ లను నియమించి నియామక పత్రాలు అందజేశారు. జనగణన తో పాటు సమగ్ర కులగణ న పూర్తి చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, స్థానిక ఎన్నికలలో బిసి లాకు 42శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేశారు.జిల్లా మహిళా అధ్యక్షురాలు గుడాల సునీత మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ 33శాతంలో మా బిసి మహిళలకు సగభాగం 50శాతం కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వాక వరలక్ష్మి, మన్నెం గోవిందరాజు,కొమ్ము వెంకట్రావు, గొర్ల దుర్గా ప్రసాద్, విప్పర్తి దుర్గాప్రసాద్, కట్టుంగ నరేష్, చింతాడ భ్రమ్మాజీ, పట్నాల జగన్ ,వివిధ కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఐఎల్‌టిసిలో ఎగ్జిబిషన్ ను తిలకించిన స్వర్ణాంధ్ర విద్యార్థులు







**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని రుస్తుం బాధ పంచాయితీలో గల అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్లో జరుగుతున్న ఎగ్జిబిషన్ అండ్ సేల్ స్టాల్స్ ను మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యాసంస్థల విద్యార్థులు సందర్శించారు. కేంద్ర హస్తకళల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20నుండి 24 వరకు ఈఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. వివిధ రాష్ట్రాల నుండి సాంప్రదాయ వస్తువులు, గృహోపకరణాలు, విద్యార్థులకు అవసరమైన పనిముట్లు, వస్త్రాలు, అలంకరణ వస్తువులు ఈ స్టాల్స్ ద్వారా అమ్మకాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా హస్తకళల శాఖ అధికారులు, ఐ ఎల్ టిసి కన్వీనర్ కలవకలను నాగ తులసిరావుతో విద్యార్థుల సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నాగ తులసి రావు అష్టకళల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. దేశ విదేశాల్లో నర్సాపురం ప్రాంతానికి చెందిన లేసు అల్లికల ప్రాధాన్యత తదితర విషయాలను వివరించారు. ఎగ్జిబిషన్ మూడవరోజు వివిధ కళా శాలలకు చెందిన విద్యార్థులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఘనంగా మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పోడూరు,మేజర్ న్యూస్ :** పోడూరు మండలం రావి పాడు గ్రామంలో గ్రామ వైసిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాలకొల్లు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి గుడాల గోపి కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ అధ్యక్షులు వద్దే సంజీవ్ కుమార్, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు,పెన్మత్స రంగరాజు, యువజన విభాగం ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్,బద్దా శరత్,వాసా జయ చంద్రశేఖర్,కేతా వెంకటేశ్వరరావు జల్లి మురళీ కృష్ణ,వద్దే సత్య ప్రసాద్,నాతి చరణ్, జల్లి చిట్టిబాబు, జాన్ సుందర్ రావు,దేవ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏనాటికి పూర్తయ్యేనో ?

– అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలను అలాగే వదిలేస్తారా ?





**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్:** అధికారంలో ఏ పార్టీ ఉన్న నిధులు మంజూరు చేసి ప్రభుత్వ కార్యాలయాలను, సంక్షేమ పథకాలను, అభివృద్ధి , వంటి కార్యక్రమాలను ఏ పార్టీ అయినా ప్రభుత్వ ఖజానా ద్వారానే అంటే ప్రజాధనం తోటే ఖర్చు చేస్తుంది.. అధికారులకు సైతం నెలనెలా ఇచ్చే జీతం కూడా ప్రజాధనంతోటే ముడిపడి ఉంటుంది. అధికారంలో ఏ పార్టీ ఉన్న చేపట్టినటువంటి పనులు అంటే నూతన భవన నిర్మాణాలు కానీ శంకుస్థాపనలకు ప్రజాధనం తోనే ఖర్చు చేస్తుంది.అది ప్రజాలా సొతే కాదా ,లేక గెలిచిన పార్టీ లా సొత్తు కాదు కదా ప్రజాధనమేగా !. గత ప్రభుత్వం హయంలో లక్షలాది రూపాయలు వెచించి కార్యాలయాలను చేపట్టినవి అర్ధాంతరంగా మధ్యలో నిలిచిపోయినవి.కొని స్లాబ్ వేసే వదిలేసినవి కొన్ని ,కనీస వసతులు లేక.పూర్తి అయిన ప్రారంభానికి కూడా నోచుకోనివి వున్న అసలు వాటి ఊసే లేదు.ప్రతి మండలంలోగత వైసిపి ప్రభుత్వంచేపట్టిన పనులు నిలిచిపోయిన సచివాలయాలపై కనీసం కన్నెత్తి చూడని అధికారులు .

సర్పంచులు, నాయకులు, గ్రామపంచాయతీ కార్యదర్శిలు వాటి పర్యవేక్షణ అధికారి కూడా పట్టించుకోక పోవడంతో దానికి తోడు సమన్వయలోపం,లోపించడంతో అవి మూలన పడి (ఎక్కడ వేసిన గొంగళి అక్కడే) అనే చందంగా ఉన్నాయని ప్రజలు అంటున్నారు. గ్రామాలలో వుండే పంచాయతీ కార్యదర్శులు కనీసం నిలిచిపోయిన కార్యాలయాలపై దృష్టి చారించకపోవడంతో ప్రజాధనం వృధా అవుతుందని ఆయా గ్రామ ప్రజలు వాపోతున్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు అని చెప్పే ప్రభుత్వం వీటిపై దృష్టి చారించకపోవడం కక్ష సాధింపు చర్య ప్రజాధనం వృధా చేయడమే అని ప్రజలు అనుకుంటున్నారు.

సంవత్సరాలు గడిచిన ప్రారంభానికి కూడా నోచుకోని సచివాలయాలపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టి ప్రజా అవసరాల నిమిత్తం నిర్మించినటువంటి కార్యాలయాలను పూర్తిచేసి ప్రజాధనం వృధా కాకుండా చూడాలని అధికారులు ఇకనైనా భవనాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వై ఎన్ కళాశాలలో రామానుజన్ జయంతి




**నరసాపురం,మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ శ్రీనివాస రామానుజన్ 138 వ జయంతిని సోమవారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతపల్లి కనకారావు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ప్రపంచ ప్రఖ్యాతి గడించి,ఎన్నో గణిత విశేషాలను చేశారని, విద్యార్థులు ఆయన చేసిన గణాంకాలను తెలుసుకొని, భవిష్యత్ ప్రణాళికలను నిర్మించుకోవాలని ' అన్నారు. విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలు, ఆయన గణిత శాస్త్రానికి చేసిన సేవలను గురించి చక్కటి ప్రసంగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యులు రీసెర్చ్ అండ్ అకడమిక్ అడ్వైజర్ ఆర్.వి.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఎస్.వి. రంగారావు, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి.ఎస్.వి.ఎస్. సాయిబాబా, పి.జి.గణిత శాస్త్ర విభాగాధిపతి జి. రంగబాబు, గణిత శాస్త్ర అధ్యాపకులు చింతా బాలరాజు, పి. కె. పరమేశ్వరి, ఎస్. కుసుమ, స్టాటిస్టిక్స్ విభాగ అధ్యాపకులు డి. నీలిమ, మౌళి నరసింహా వర్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పొన్నమండ కుటుంబ సభ్యులను పరామర్శించిన కొల్లు



**పాలకొల్లు /నరసాపురం,మేజర్ న్యూస్:** యలమంచిలి మండలం లక్ష్మి పాలెం గ్రామంలో ఇటీవల వేటకు వెళ్లి చనిపోయిన పొన్నమండ జయరాజు వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్ది రాజు పరామర్శించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో లక్ష్మీ పాలెం పార్టీ అధ్యక్షుడు బెజవాడ శ్రీను, పొన్నమండ నాగరాజు, పొన్నమండ ముత్యాలరావు, మొంకా రవి, మల్లాడి ఏడుకొండలు, పొన్నమండ శ్రీను, పొన్నమండ నరసింహస్వామి, పొన్నమండ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించిన స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** పల్స్ పోలియో కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చిన పల్స్ పోలియో స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మాలిని ,ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ భార్గవి మండలంలోని జీలుగుమిల్లి,తాటాకులగూడెం గ్రామాలలో ఇంటింటికి తిరిగి పరిశీలించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం వంద శాతం పూర్తి కావాలి అనే ఉద్దేశంతో ఆయా గ్రామాలలో ఇంటింటికి తిరిగి పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. వీరితోపాటు జీలుగుమిల్లి వైద్యాధికారులు డాక్టర్ మణికంఠ, డాక్టర్ పవన్,సి హెచ్ఓ. శ్రీనివాసరాజు,పీ హెచ్ఎన్. నాగమణి,హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్, నాగేశ్వరరావు, ఏఎన్ఎం సుబ్బలక్ష్మి,సలీమా, అంగన్వాడీ టీచర్స్ ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# కష్టపడి ప్రజలకు సేవ చేస్తున్న పోలీసులు





**– చిన్న తప్పు జరిగితే దాని ప్రభావం కూడా అంతే ఉంటుంది**
**– ఐజి అశోక్ కుమార్,ఎస్పి శివ ప్రతాప్ కిషోర్**

**పెదవేగి,మేజర్ న్యూస్ :** పోలీస్ సిబ్బంది ఎంతో కష్టపడి ప్రజలకు సేవ చేస్తారని ఏదైనా చిన్న తప్పు జరిగితే దానిపై ప్రభావం కూడా అంతే ఉంటుందని జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. సోమవారం పెదవేగి ట్రైనింగ్ సెంటర్‌కి చిత్తూరు జిల్లా నుంచి 142 మంది ట్రైనింగ్ పోలీస్ కానిస్టేబుల్స్ రిపోర్ట్ చేసిన నేపథ్యంలో, పెదవేగి పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్ ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ వారు ముఖ్య అతిథులుగా హాజరైన సందర్భంగా డిటిసి ప్రిన్సిపల్ ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు ముఖ్య అతిథులను సాదరంగా స్వాగతం పలికారు. జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ 9 నెలలు ట్రైనింగ్ కొరకు వచ్చిన పోలీస్ సిబ్బంది అందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలిపి, ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది తుఫాను వరదలు ఏ కష్టం వచ్చినా ప్రజలకు ముందుగా గుర్తుకు వచ్చేది అమ్మ ఆ తర్వాత పోలీసు వారిని, పోలీస్ డిపార్ట్మెంట్ వారని రహదారి ప్రమాదాలు జరిగిన శాంతిభద్రతలకు విఘాతం కలిగిన ముందుండేది పోలీసు అని గుర్తు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్ మాట్లాడుతూ ట్రైనింగ్ ప్రోగ్రానికి హాజరైన జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్‌కి, అలాగే అదనపు ఎస్పీ అడ్మిన్ సూర్యచంద్రరావు కి జంగారెడ్డిగూడెం ఏ ఎస్ పి సుస్మిత కి అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్ గా ఎంతో కష్టపడి మూడు నాలుగు లక్షల మంది పోటీలో నిలబడి పరీక్షలకు , శారీరక పరీక్షలకు హాజరై సరే ఎంతో కష్టపడి ఉద్యోగాన్ని సంపాదించుకున్నటువంటి పోలీస్ కానిస్టేబుల్ ,కుటుంబ సభ్యులందరినీ ఐజి అభినందించారు, ఈ కార్యక్రమములో ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ షేక్ మస్తాన్ పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు ,ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి యు రవిచంద్ర ,డి.ఎస్.పి డి శ్రావణ్ కుమార్ , ఏ ఆర్ డి ఎస్ పి చంద్రశేఖర్ , ఇన్స్పెక్టర్లు రామారావు ,రఘు ,ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు ,కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ , జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ జీలుగుమిల్లి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు , ఆర్ ఐ పవన్ కుమార్ , కృష్ణంరాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకోవాలి

**: ఎంపీడీవో రాజు**




**చాట్రాయి,మేజర్ న్యూస్:** సమాచార హక్కు చట్టం గురించి ప్రతి ఒక్కరు కూడా తెలుసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి రాజు సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సమాచారం హక్కు చట్టం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు కూడా కార్యాలయాల్లో ప్రభుత్వ పనితీరు అభివృద్ధి పథకాల గురించి తగిన కృషి చెల్లించి సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి ఒక్కరు కూడా సమాచారాన్ని పొందవచ్చన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది అలసత్వం, పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు అంశాల గురించి సమాచారాన్ని పొందే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి మీ శివశంకర్, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ క్షీరరామలింగేశ్వర దేవస్థానంలో సప్త ప్రదక్షణాలు





**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణంలో వెంచేసియున్నా శ్రీ క్షీరరామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం సప్త ప్రదక్షణములో పాల్గొన్న భక్తుల సంఖ్య సుమారు 250 మంది భక్తులు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు ఆలయ చైర్మన్ మీసాల రామ చంద్రరావు ,ధర్మకర్త పి శ్రీదేవి, ఆలయ సూపెర్డనెంట్ పివాసుఆలయ సిబ్బంది పాల్గొన్నారు,

# సైన్స్ పట్ల విద్యార్థులకు ఆసక్తి పెంచాలి



**౹జిల్లా కలెక్టర్ సెల్వి, ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలే భవిష్యత్ భారత దర్శనానికి దర్పణాలని, భావిభారత నిర్మాతలైన విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని, సాంకేతికతపై పట్టును పెంచాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులందరిపై ఉందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కూడా అనేక వినూత్న కార్యక్రమాలను ఆదర్శవంతంగా అమలు చేస్తోందని వారు వెల్లడించారు. ఆర్ఆర్ పేటలోని ఈదర సుబ్బమ్మ దేవి నగరపాలకోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటితో కలిసి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల నమూనాలను వారు ఆసక్తిగా తిలకించారు. అనంతరం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ తరగతి గదులలో విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను,శాస్త్ర, సాంకేతిక రంగాల పట్ల ఉన్న అవగాహనను మరింత పెంచేందుకు అధికారులు, ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా పాటుపడాలని సూచించారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ రేపటిపౌరుల్ని ప్రతిభ గల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దీ, దేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాలలో అభివృద్ధిదిశగా తీసుకెళ్ళాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారిణి ఎమ్. వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ కార్యక్రమ లక్ష్యాన్ని వివరించారు. మొత్తం 7 విభాగాల్లో విద్యార్థులు ప్రాజెక్ట్ నమూనాలను రూపొందించారన్నారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, డివైఈవో రవీంద్ర భారతి, డీసీబీ సెక్రెటరీ సర్వేశ్వరరావు, ఎంఈవో – 2 అరుణ్ కుమార్, స్కూల్ హెచ్ఎం కుటుంబరావు, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, టిడిపి నాయకులు బెల్లపుకొండ కిషోర్, ఆర్నేపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు



**చాట్రాయి మేజర్ న్యూస్,** మండలంలోని జనార్ధన వరం గ్రామం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో 18 కుటుంబాల వారు చేరినట్లు తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు తెలిపారు. వైసీపీలో చేరిన వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొత్తగా పార్టీలో చేరిన వారు పార్టీ విధివిధానాలకు కట్టుబడి పని చేయాలని, పార్టీ నాయకులతో కలిసి ముందుకు సాగాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచి పనులకు ఆకర్షితులయి వైసీపీని వీడి టిడిపిలో చేరినట్లు తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవ రెడ్డి, టిడిపి మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు మాదాసు చంద్రకళ, గ్రామ పార్టీ అధ్యక్షులు మాదాసు చిన్న పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బాలచందర్‌కు సత్కారం



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ రాష్ట్ర సృజనాత్మక మరియు సంస్కృతి సమితి సౌజన్యంతో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో అమలాపురంలో 160వ జాతీయ శతాధిక కవి, గాయక సమ్మేళనంలో పెనుగొండకు చెందిన ప్రముఖ కవి,రచయిత డాక్టర్ బాలచందర్ సాదేకు రాజమహేంద్రవరం కమాండర్ ఏపీఎస్ పీఎఫ్ యస్పీ డాక్టర్ కొండా నరసింహారావు దంపతులు, విశిష్ట అతిథి శ్రీనాథ వంశీయులు కావూరి శ్రీనివాస శర్మలు అభినందిస్తూ శాలువా ,జ్ఞాపిక ,సర్టిఫికెట్, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్వికెపి కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె. రామచంద్రరాజు, ఎస్వికెపి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు, ఎస్వికెపి ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ కొల్లి వేంకట రామ సూర్య నారాయణ,పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ జి తమ్మయ్య, విశ్రాంత ఆచార్యులు రంకిరెడ్డి రామమోహనరావు తదితరులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు



**కైకలూరు, మేజర్‌న్యూస్:** కైకలూరు మండలం రాచపట్నం గ్రామంలోని ఏలోహిమ్ వర్షిప్ సెంటర్ వారు పాస్టర్ జెకర్యా ఏర్పాటు చేసిన యేసు క్రీస్తు జన్మదిన మహోత్సవం క్రిస్మస్ వేడుకల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకలలో కెనడా దేశం నుండి దైవజనులు ట్రావెల్స్ గుడివాడ నుండి ఈదా డేవిడ్ రాజు క్రిస్మస్ సందేశం అందించారు ఈకార్యక్రమానికి జక్రయ్య ఆహ్వానం మేరకు టిడిపి నాయకులు జక్కుల విజయ్ కుమార్ , మానికొండ రాజారావు పాల్గొన్నారు. కంచర్ల సుశీలమ్మ కుమార్తెల ఆర్థిక సహాయంతొ నాయకులచేతుల మీదుగా విధవరాళ్లకు చీరలు పంపిణి చేశారు. అనంతరం దైవజనులు ట్రావెల్స్ , జె విజయ్, జక్రయ్య ,సంఘ పెద్దలు ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామస్తులకు క్రిస్మస్ విందు ఏర్పాటు చేయడం జరిగింది అందరూ సంతోషంగా విందులో పాల్గొని కేక్ పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో దైవసేవకులు టి అబ్రాహాము, కె రాబర్ట్, ఎం సమూయేలు, ప్రేమ్ , ఏసురత్నం, రాజశేఖర్, రవి కిరణ్ ,మానికొండ నాని, అద్దంకి నటరాజు , గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్‌కు ఘన స్వాగతం పలికిన నేతలు,అధికారులు





**భీమవరం,మేజర్ న్యూస్ :** కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సోమవారం భీమవరంలో అటల్ – మోదీ సుపరిపాలన యాత్రలో పాల్గొని, ఉండి బైపాస్ రోడ్డు కూడలిలో ఏర్పాటు చేసిన అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రత్యేక ఛాపర్‌లో పెద్దఅమీరంలో ఏర్పాటుచేసివున్న హెలిపాడ్‌కు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజుతో కలిసి చేరుకున్నారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జడ్పీ చైర్మన్ గంటా పద్మ శ్రీ,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, తాడేపల్లిగూడెం, నరసాపురం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్‌లు బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడినాయకర్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు,బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినం పూడి శ్రీదేవి, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి,అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, టిడిపి నాయకుడు మెంటే పార్థసారథి, జిల్లా నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

# బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి



**భీమడోలు ,మేజర్ న్యూస్:** బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, దీనిలో ప్రజలతో పాటు, అధికార యంత్రాంగం సైతం భాగస్వాములు కావాలని, బాలల సంరక్షణ జిల్లా అధికారి సూర్యచక్ర వేణి కోరారు.మండల పరిషత్ సమావేశ మందిరంలో వచ్చే సంవత్సరం మార్చి నెల ఎనిమిదో తేదీతో ముగిసే వందరోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా బాలల సంరక్షణ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యచక్ర వేణి పాల్గొన్నారు. కార్యక్రమానికి భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవితో పాటు, తహసిల్దార్ రమాదేవి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ఐసిడిఎస్ భీమడోలు ప్రాజెక్ట్ పరిధిలోని క్లస్టర్ పర్యవేక్షకులు రూపా దేవి, నూర్జహాన్, సహకరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సూర్య చక్రవేణి బాల్య వివాహాల సమాచారం అందజేయాలని కోరారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి మాట్లాడుతూ, సామాజిక దురాచారంగా బాల్య వివాహాలను అభివర్ణించారు. కార్యక్రమంలో అంబరుపేట గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటరావు, స్వచ్ఛంద సంస్థ క్రాఫ్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మానూరు ఎంపీపీ స్కూల్లో ముస్తాబు కార్యక్రమం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** మానూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముస్తాబు కార్యక్రమం వారం జరిగింది. ప్రభుత్వ ఆదేశానుసారం పాఠశాల ప్రాంగణాన్ని, తరగతి గదులను శుభ్రం చేశారు. ప్రధానోపాధ్యాయులు తేర ప్రసాద్ బాల బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతను ప్రోత్సహించే లక్ష్యంతో పాఠశాలకు, పెద్ద మిర్రర్, దువ్వెనలు, పౌడర్స్, సంతూర్ సబ్బులు, టవల్స్, నాప్కిన్స్, నెయిల్ కట్టర్, నీటి బకెట్, జగ్గు కొనడం జరిగింది, విద్యార్థులు గోళ్లను జుట్టును , యూనిఫామ్, బూట్లు వేసుకుని రావాలి ముఖం శుభ్రంగా కడుక్కోవాలని హెచ్‌ఎం చెప్పారు. ప్రతి క్లాస్‌కి చెకింగ్ లీడర్లు ను, ఉపాధ్యాయురాలు తాలాడ అరుణ ఏర్పాటు చేసి, పర్యవేక్షించుకోవాలని చెప్పారు. ఉపాధ్యాయురాలు బోడ. బిందు, పాఠశాల చైర్మన్ పేరం రాము, శిరీష, తేరా ఉషారాణి, గొట్టికల రజిని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయవద్దు

**– సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**

**ఉండి,మేజర్ న్యూస్:** ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మండిపడ్డారు. సోమవారం ఉండి మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఏరియా కార్యదర్శి కలి శెట్టి వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో గతంలో 90 శాతం ఉన్న కేంద్ర ప్రభుత్వం వాటాను 60 శాతానికి కుదించి ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తూ పరోక్షంగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేస్తుందన్నారు. ఇప్పటికే కేవలం 10 శాతం వాటా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ శ్రామికులకు 100 రోజుల పని దినాలు చూపించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని అలాంటిది 40 శాతం వాటా కేటాయిస్తే ఉపాధి హామీ పథకానికి నీళ్లు వదులుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ పథకానికి 60 వేల కోట్ల నిధులు కేటాయించి ఉపాధి హామీ శ్రామికులను ఆదుకోవాలని వారు




డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని ఉండి మండల డిప్యూటీ తహసిల్దార్ రత్నకుమార్‌కు అందజేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి పి దుర్గ భవాని, సిపిఐ జిల్లా కార్యదర్శి కోణాల భీమారావు నాయకులు ఎం సీతారాం ప్రసాద్, రంగారావు, సనపల శ్రీనివాస్, గొల్లయ్య, కర్రి సూరిబాబు, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వీఆర్ ఓ లపై పని భారం తగ్గించండి



**ఉండి,మేజర్ న్యూస్ :** వివిధ యాప్‌ల సర్వే పేరిట తమపై పెంచిన పని భారాన్ని తగ్గించాలని ఉండి మండల వీఆర్వో అసోసియేషన్ అధ్యక్షులు శైలాడ చిన్నారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉండి మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ రత్నకుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ వీఆర్వోలు బూత్ లెవల్ అధికారులు గా పనిచేస్తున్నారని అంతేకాకుండా రీసర్వే పేరిట గ్రామాలలో రైతుల వద్ద నుంచి సమాచారం తీసుకుంటున్నామని అదేవిధంగా వివిధ యాప్ల పేరిట మరింత సమాచారం తెలుసుకోవాలని తమపై పని భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రం అందించిన వారిలో అద్దంకి బాబి, కృష్ణంరాజు, అప్పలాచార్యులు, గోవింద రాజులు, విజయలక్ష్మి, మరియమ్మ, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, కె ఎస్ ఎన్ వర్మ తదితరులు ఉన్నారు.

## ఆర్‌టిసి మాజీ ఉద్యోగి గోపా నాగేశ్వరరావు ఇకలేరు



పాలకొల్లు, మేజర్ న్యూస్: మండలంలో శివదేవుని చిక్కాల గ్రామంలో జన్మించిన గోపా నాగేశ్వరరావు గుండెపోటుతో మృతి చెందారు.ఏపీ ఎస్ ఆర్ టి సిలో కండక్టర్గా ఆయన ఉద్యోగ ప్రస్థానం మొదలై ఎస్‌ఎంగా రిటైర్ అయ్యారు, తాడేపల్లిగూడెం, వైజాగ్ వంటి ప్రదేశాల్లో ఆయన ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు, ఈయన భార్య కరోనా సమయంలో మృతి చెందారు, ఒక కుమారుడు , కుమార్తె గలరు, కుమారుడు కుటుంబం అమెరికాలో నివాసం ఉంటున్నారు, అల్లుడు కుమార్తె తూర్పుగోదావరి జిల్లాలో స్థిరపడ్డారు, నాగేశ్వరరావు మృతి పట్ల జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ బాబ్జి, పలువురు పట్టణ ప్రముఖులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు,

## వివేకానంద స్కూల్ నందు శ్రీనివాస రామానుజం జయంతి వేడుకలు



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా మారుటేరు వివేకానంద పాఠశాల యందు వేడుకలు నిర్వహించారు పాఠశాల గణిత ఉపాధ్యాయని వి లక్ష్మీ సుందరి మాట్లాడుతూ రామానుజం ప్రపంచ ప్రఖ్యాత భారతీయ గణిత మేధావి గణితంలో ఎనలేని కృషి చేసారని కొనియాడారు మరొక గణిత ఉపాధ్యాయుడు కె.యశ్వంత్ కుమార్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుండి వచ్చిన రామానుజం శాస్త్రీయ శిక్షణ లేకపోయినా సంఖ్య సిద్ధాంతం, అనంత శ్రేణులు, నిరంతర భిన్నాలు వంటి రంగాలలో విశేషమైన కృషి చేసారు అతని సిద్ధాంతాలు గణిత ప్రపంచాన్ని మార్చాయని ప్రతి సంవత్సరం డిసెంబర్ 22వ తేది అయన పుట్టినరోజు ను జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకొంటారని తెలిపారు

ఈ కార్యక్రమంలొ స్కూల్ డైరెక్టర్ జి రామారెడ్డి, ఉపాధ్యాయులు సి హెచ్ తులసి ఎమ్ వెంకటేశ్వర రెడ్డి, కె పి ప్రభాకర్, యు అనిత, యు భారతి, వి భ్రమరాంబ, కె కరుణ కుమారి, కె రూపాదేవి, కె ఆర్ విజయ ఏ అమర తదితరులు పాల్గొన్నారు.